News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :151 | ఖమ్మం | శుక్రవారం, జూలై 19, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మాట ఇచ్చాం.. మాఫీ చేశాం

## సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం

## ఆగస్టు 15లోగా రూ.2 లక్షల ప్రక్రియ పూర్తిచేస్తాం

## పాస్‌బుక్కే ప్రాతిపదిక

## నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ

## రైతు రుణమాఫీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ : "2022 మే 6న వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారు. రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారు. 2023 సెప్టెంబరు 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఇచ్చిన హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నాం. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రుణమాఫీ అమలుతో మరోసారి రుజువైంది. తొలివిడతగా సున్నా నుంచి రూ.లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లు విడుదలచేశాం. రెండో విడతగా సున్నా నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా సున్నా నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.31 వేల కోట్లు రైతుల రుణఖాతాల్లో వేసి.. వారిని రుణ విముక్తులను చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకుపచ్చ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లో హాజరైన అన్నదాతలు, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

వివరాలు 2లో..



# వణికిస్తున్న వరద

## రాష్ట్రంలో ముమ్మరంగా వానలు

## ఎగువ నుంచి గోదావరికి భారీ ప్రవాహం

## ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పొంగుతున్న వాగులు, వంకలు

## పెద్దవాగు ప్రాజెక్టుకు గండి

## విలీన మండలాలకు పొంచి ఉన్న ముప్పు

## ఏలూరు జిల్లాలో కొట్టుకుపోయిన కారు

## నేడూ రేపూ భారీ వర్షాలు

సీకే న్యూస్ హైదరాబాద్ :ఓ పక్క ఎడతెగని వానలు... మరోపక్క గోదావరికి ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద... కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో.. రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పలుచోట్ల తీవ్రత అధికంగా ఉంది. గురువారం ఉదయం నుంచి కుండపోత కురుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వరిచేలు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఏజెన్సీ ప్రాంత మండలాల్లో వరద ఉద్ధృతి పెరగడంతో.. రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో ఓ కారు కొట్టుకుపోయింది. అందులో ప్రయాణిస్తున్న ఐదుగురిని స్థానికులు కాపాడారు. ఆంధ్రా-తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు పెద్దవాగుకు 250 మీటర్ల మేర గండి పడింది. ఈ ప్రభావం ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలపై పడింది. ఇప్పటికే వేలేరుపాడు మండలంలోని కమ్మరిగూడెం, అల్లూరినగర్, రాళ్లపూడి తదితర గ్రామాల్లో కొన్ని ఇళ్లు వరదలో కొట్టుకుపోయాయి. గండి కారణంగా వరద ఉద్ధృతి మరింత పెరిగి కొన్ని గ్రామాలు నామరూపాల్లేకుండా పోతాయన్న ఆందోళన నెలకొంది. పశ్చిమ మధ్య, దాన్ని అనుకుని

వివరాలు 2లో..

# సిల్క్, టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయండి

## కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ వినతి



ఏపీలో చేనేతకు ప్రసిద్ధి పొందిన ధర్మవరంలో సిల్క్ పార్క్, మంగళగిరిలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ఆయన గురువారం ఇక్కడ కేంద్ర మంత్రిని కలిసి

వివరాలు 2లో..

# రైతన్నకు రుణ విముక్తి

- రూ.లక్ష లోపు రుణాల మాఫీకి రూ.6,098 కోట్లు విడుదల
- నల్గొండ జిల్లాకు రూ.454 కోట్లు
- 10,84,050 కుటుంబాలకు చెందిన 11,50,193 మంది కర్షకులకు లబ్ధి



సీకే న్యూస్ హైదరాబాద్ : పంట రుణాల మాఫీ పథకంలో తొలి విడతగా రూ.లక్షలోపు మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం 11,50,193 మంది రైతుల ఖాతాలకు రూ.6,098.93 కోట్లు విడుదల చేసింది. తొలి

వివరాలు 2లో..



# తెదేపా, వైకాపా ఘర్షణ..

## పుంగనూరులో తీవ్ర ఉద్రిక్తత

- మాజీ ఎంపీ రెడ్డెప్ప నివాసానికి ఎంపీ మిథున్‌రెడ్డి రాక
- రైతులతో కలిసి అక్కడికి వచ్చిన తెదేపా నేతలు
- నేతిగుట్లపల్లె నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్
- రాళ్లు రువ్వుకున్న అధికార, ప్రతిపక్ష శ్రేణులు
- ఏడుగురు తెదేపా కార్యకర్తలు, కానిస్టేబుల్‌కు గాయాలు
- గాల్లోకి రబ్బరు బుల్లెట్లు పేల్చిన ఎంపీ గన్‌మెన్

వివరాలు 2లో..

# నన్ను హతమారుస్తామంటూ బెదిరింపులు



తనను హతమారుస్తామంటూ ఎస్‌ఎంఎస్‌లు, బెదిరింపు ఫోన్‌కాల్స్ వస్తున్నాయని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ముస్లింలపై కేంద్రంలోని భాజపా సర్కారు ద్వేషం పెంచుకుందని విమర్శించారు. గురువారం

వివరాలు 2లో..

# పెద్దవాగు ప్రాజెక్టుకు భారీ గండి



- దాదాపు 250 మీటర్ల పొడవున కొట్టుకుపోయిన ఆనకట్ట
- జలదిగ్బంధంలో తెలంగాణ, ఏపీ పరిధిలోని 14 గ్రామాలు
- రెండు వేల కుటుంబాలపై వరద ప్రభావం
- సెల్‌పోన్లు పనిచేయకపోవడంతో ఏం జరుగుతోందో తెలియని దుస్థితి
- వాగులో చిక్కుకున్న 28 మందిని హెలికాప్టర్‌తో రక్షించిన సిబ్బంది

వివరాలు 2లో..

# కుక్కల దాడులను ఎలా నియంత్రిస్తారో చెప్పండి?

## మంగళవారం కూడా ఓ చిన్నారి బలయ్యాడు

## తగిన చర్యలు చేపట్టకుంటే ఉపేక్షించం

## ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



సీకే న్యూస్ హైదరాబాద్ :మనుషులపై వీధి కుక్కల దాడులను ఎలా నియంత్రిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని, జీహెచ్‌ఎంసీని హైకోర్టు ఆదేశించింది. కమిటీలు వేయడం వంటి చర్యలు ఏం చేపట్టారన్నది ముఖ్యంకాదని..

వివరాలు 2లో..

# 2019 తర్వాత తొలిసారి జనం మధ్య ప్రయాణించిన జగన్

## బెంగళూరు నుంచి విజయవాడ రాక

## విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న జగన్



సీకే న్యూస్ హైదరాబాద్ :: వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల ప్రచారం తర్వాత తొలిసారి సామాన్య ప్రజలతో కలిసి విమానంలో

వివరాలు 2లో..

# మాట ఇచ్చాం.. మాఫీ చేశాం

- మొదటి పేజీ తరువాయి

### పదేళ్లలో దఫదఫాలుగా చేసింది రూ.21 వేల కోట్లే

"మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాటతప్పారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆయన.. మొత్తం రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారు. అయిదేళ్లలో దఫదఫాలుగా రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. ప్రతి రైతుకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. రూ.12 వేల కోట్లలో దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి మాఫీ చేయలేదు. గత ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు మిగిలిపోయి.. రైతుల అప్పులు తీరలేదు. అన్నదాతలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా.. ప్రజలకిచ్చిన మాటను కేసీఆర్ నెరవేర్చలేదు. మేము ఇచ్చిన మాట ప్రకారం.. ఒకే దఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నాం. మా ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణస్వీకారం చేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నాం. డిసెంబరు 9న మరో పండగ ఉంది. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు అది. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం.

### వారి మాటలను నమ్మొద్దు

రుణమాఫీకి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటారన్న అపోహను కొందరు సృష్టిస్తున్నారు. రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రాతిపదిక కాదు. పాస్‌బుక్కు ప్రాతిపదికనే అమలవుతుంది. భూమి ఉండి, ఆ భూమికి పాస్‌బుక్ ఉండి, దానిపై రుణం తీసుకుంటే.. మాఫీ చేస్తాం. ఈ విషయంలో కొందరు తప్పుదోవ పట్టించేలా చెప్పే మాటలను నమ్మొద్దు. దీనిపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలి. చదువుకోని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే.. బ్యాంకు అధికారులను సంప్రదించాలి. రుణమాఫీకి సహకరిస్తున్న బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు. రైతు ఖాతాల్లోకి మాఫీ సొమ్ము చేరేలా వ్యవసాయ శాఖ అధికారులు చూడాలి.

### సవాల్ విసిరినవారు గుర్తుపెట్టుకోవాలి

తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకే రూ.7 వేల కోట్ల చొప్పున వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులున్నా ఏడు నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఇప్పుడు రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరినవారిని రాజీనామా చేయాలంటూ మేము అడగం. కానీ, గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదనే విషయాన్ని.. సవాళ్లు విసిరినవారు గుర్తుపెట్టుకోవాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు: భట్టి

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. "భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఇది. ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర ఇప్పటివరకూ లేదు. పదేళ్ల కిందట ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి.. మాకు అప్పజెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని
ఎన్నికల సమయంలో మాట ఇచ్చాం. దాని ప్రకారం ఒకే విడతలో రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తున్నాం. 40 లక్షల రైతుల ఖాతాల తరఫున రాష్ట్ర ప్రభుత్వమే రుణాలు చెల్లిస్తోంది" అని తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. "రైతు లోకానికి ఇది ఒక పెద్ద పండగ. క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే ఈరోజు దేశానికి తెలంగాణ మోడల్‌గా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతం సృష్టిస్తోంది. ఇందుకు రాష్ట్ర రైతాంగం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 11 మందికి రుణమాఫీ చెక్కుల అందజేత

రూ.లక్ష రుణమాఫీ అయిన 11 మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో చెక్కులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ(తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్(చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి(లేమూరు), బండి జగదాంబ(గూడూరు), ఎర్ర అండాలు(ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య(పెద్ద ఎల్కచర్ల-జిల్లెడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య(అగిర్యాల-కొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ(తుమ్మలూరు-మహేశ్వరం మండలం), అరకోటం శారద(ముక్తమదారం-కడ్తాల్ మండలం), విట్యాల అండాలు(కృష్ణనగర్-ఫరూఖ్‌నగర్ మండలం), మల్లిగారి మాణిక్యరెడ్డి(గోపులారం-శంకర్‌పల్లి మండలం) సీఎం చేతులమీదుగా చెక్కులు అందుకున్నారు.

### నెలాఖరుకు వరంగల్‌లో భారీ బహిరంగసభ

రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకొన్న నేపథ్యంలో సోనియా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుదామా? అని రైతువేదికల్లో ఉన్న అన్నదాతలను ముఖ్యమంత్రి అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లు కొట్టడంతో.. సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గేలకు కృతజ్ఞత తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో.. అక్కడే ఈ నెలాఖరులో కృతజ్ఞత సభ పెడతామని, దానికి రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు చెబుతామని రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి దిల్లీ వెళ్లి.. ఆయనను వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు.

# తెదేపా, వైకాపా ఘర్షణ..

తెదేపా, వైకాపా వర్గాల ఘర్షణతో చిత్తూరు జిల్లా పుంగనూరులో గురువారం ఉద్రిక్తత నెలకొంది. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఉదయం పట్టణంలోని మాజీ ఎంపీ, వైకాపా నేత రెడ్డెప్ప ఇంటికి వచ్చారని తెలిసి.. పుంగనూరు మండలం నేతిగుట్లపల్లె జలాశయ భూనిర్వాసితులతో పాటు తెలుగుదేశం నాయకులు అక్కడికి చేరుకున్నారు. ఎంపీ కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ పనులు చేసిందని, నిర్వాసితులకు ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో తెదేపా-వైకాపా కార్యకర్తల మధ్య జరిగిన వాగ్వాదం.. కర్రలు, కుర్చీలు విసిరేసుకుని, రాళ్లు రువ్వుకునే వరకు వెళ్లింది. ఈ ఘటనలో తెదేపాకు చెందిన సొహైల్ బాషా, నాగరాజు, షామీర్, ప్రసాద్, సల్మాన్, సయ్యద్, సుధాకర్‌లకు గాయాలయ్యాయి. కానిస్టేబుల్ కృష్ణమూర్తికి దెబ్బలు తగిలాయి. ఎంపీ, మాజీ ఎంపీ వాహనంతోపాటు మరో 8 వాహనాలు ధ్వంసమయ్యాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విడతలు విడతలుగా దాడులు జరగడంతో రోజంతా పుంగనూరులో తీవ్ర ఉద్రిక్తత కొనసాగింది. పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పడంలో విఫలమయ్యారు. ఒకానొక సమయంలో ఎంపీ మిథున్‌రెడ్డి గన్‌మెన్ గాల్లోకి రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారు. గుర్తుతెలియని వ్యక్తులు కొందరు మాజీ ఎంపీ రెడ్డెప్ప కారుకు నిప్పు పెట్టడంతో పరిస్థితి చేయి దాటేలా కనిపించింది. అయితే పోలీసులు మిథున్‌రెడ్డిని బయటకు రాకుండా కట్టడి చేశారు. తెదేపా శ్రేణులు శాంతించిన తర్వాత సాయంత్రం ఆయనను పోలీసు వాహనంలో పుంగనూరు దాటించారు.

### న్యాయం అడిగితే రాళ్ల దాడి చేస్తారా?

ఎలాంటి అనుమతులు లేకుండా నేతిగుట్లపల్లి జలాశయం నిర్మించడమే కాకుండా భయపెట్టి రైతుల భూములు లాక్కుని అప్పటి మంత్రి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇప్పించలేదని పుంగనూరు మండల తెదేపా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆరోపించారు. పరిహారం విషయంపై న్యాయం చేయాలని ఎంపీని కలిసేందుకు వస్తే రెడ్డెప్ప ఇంటిపై నుంచి వైకాపా కార్యకర్తలతో రాళ్లు రువ్వించారని తెలిపారు. దానివల్లే కానిస్టేబుల్ గాయపడ్డారన్నారు. న్యాయం అడిగేందుకు వస్తే రాళ్ల దాడి చేస్తారా అని ప్రశ్నించారు. గతేడాది ఆగస్టులో చంద్రబాబును పుంగనూరుకు రానివ్వకుండా పోలీసుల ద్వారా వైకాపా నేతలు అడ్డుకున్నారన్నారు. వందల మంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి జైళ్లకు పంపించిన ఘనత మిథున్‌రెడ్డి, ఆయన తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిదేనన్నారు. ఇటీవల పట్టణంలోని ఇండోర్ స్టేడియాన్ని గుర్తుతెలియని వ్యక్తులు కూల్చేశారని.. దాన్ని పరిశీలించేందుకు మిథున్‌రెడ్డి పుంగనూరుకు వచ్చారని వైకాపా నాయకులు చెప్పారు. మాజీ ఎంపీ ఇంట్లో మిథున్‌రెడ్డి ఉండగా తెదేపా కార్యకర్తలు రాళ్లు రువ్వారని తెలిపారు. పుంగనూరు నియోజకవర్గంలో మిథున్‌రెడ్డి కుటుంబం రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణ పనులు చేపట్టింది. భూములు కోల్పోయే రైతులకు ఒక్కరికీ పరిహారం ఇవ్వకపోవడంతో వారు ఆగ్రహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి పుంగనూరుకు వస్తే అడ్డుకుంటామని బాధితులు గతంలోనే హెచ్చరించారు. గత నెలలో ఈ నేతలిద్దరూ పుంగనూరు వస్తున్నారని.. తెదేపా నేతలతో కలిసి నిరసన తెలిపారు. శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని పోలీసులు ఎంపీ, ఎమ్మెల్యేలను తిరుపతిలోనే నిలువరించారు. గురువారం ఉదయం పోలీసులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే మిథున్‌రెడ్డి మాజీ ఎంపీ రెడ్డెప్ప ఇంటికి రావడంతో ఉద్రిక్తత తలెత్తింది.

# వణికిస్తున్న వరద

- మొదటి పేజీ తరువాయి

ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. వచ్చే రెండు మూడు రోజుల్లో ఇది మరింత బలపడి వాయవ్య దిశగా ఒడిశా తీరంవైపు కదిలే అవకాశం ఉంది.

దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమల్లో మరో రెండు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు స్టెల్లా సూచించారు. గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని తెలిపారు. అల్పపీడన ప్రభావంతో శుక్రవారం ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, శ్రీకాకుళం నుంచి తిరుపతి జిల్లా వరకు పలు చోట్ల ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు.

### 'తూర్పు'లో పలుచోట్ల ముంపు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా వాన కురిసింది. రాజమహేంద్రవరం నగరం, గ్రామీణం, గోపాలపురం నియోజకవర్గాల్లోని పలు కాలనీలు ముంపుబారిన పడ్డాయి. దేవరపల్లి ఎస్సీ కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరింది. స్థానిక తెదేపా నాయకులు, పంచాయతీ సిబ్బంది కలిసి జేసీబీ సాయంతో కాలువలో పూడిక తీసి, ఆ నీటిని చెరువులోకి మళ్లించడంతో సమస్య పరిష్కారమైంది. స్థానిక స్టేట్‌బ్యాంక్‌లోకి నీరు చేరడంతో బ్యాంకులోని బ్యాటరీలు, కంప్యూటర్లు తడిశాయి.

తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో సుమారు 7,400 ఎకరాలు మునిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. కోనసీమ జిల్లాలో 5,500 ఎకరాలకు సరిపడా వేసిన నారుమడులు మునిగిపోయాయి. రాజమహేంద్రవరంలో కొన్ని ప్రాంతాలు సాయంత్రం వరకు ముంపులో ఉన్నాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల కలెక్టర్లు ప్రశాంతి, మహేశ్‌కుమార్ అధికారులతో సమీక్షించారు.

### విలీన మండలాలపై జలఖడ్గం

గురువారం ఉదయం 7 గంటల వరకూ ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడులలో కురిసిన వర్షపాతం 39.2 మి.మీ. మాత్రమే. ఆ తర్వాతి నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ 395.2 మి.మీ. కురిసింది. వాగులు, వంకలు పొంగాయి. కుక్కునూరు మండలంలో పలు రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి. గుండేటి వాగు ఉద్ధృతికి వంతెన అప్రోచ్ కొట్టుకుపోయింది. దిగువ గ్రామాలతో పాటు వేలేరుపాడు మండలానికి రాకపోకలు నిలిచిపోయాయి. కుక్కునూరు-అశ్వారావుపేట రహదారిలో ఊట్లపల్లి వద్ద భారీ వృక్షం నేలకొరిగి, వాహనాలు ఆగిపోయాయి. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వరద దృష్ట్యా అధికారులు మండలాల్లోనే ఉండాలనీ, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేశారు.

# పెద్దవాగు ప్రాజెక్టుకు భారీ గండి

భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి ప్రాజెక్టు పెద్ద వాగుకు 250 మీటర్ల పొడవున గండిపడింది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 18.6 అడుగులు దాటడం, మూడు క్రస్ట్‌గేట్లలో ఒకటి పనిచేయకపోవడంతో గురువారం రాత్రి 7.45 గంటల సమయంలో కట్ట తెగింది. దిగువన అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి, కోయరంగాపురం, కొత్తూరు, రమణక్కపేట గ్రామాలకు పాక్షికంగా నష్టం జరగ్గా... ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కమ్మరిగూడెం, ఒంటిబండ, కోయమాదారం, కొత్తపూచిరాల, పాతపూచిరాల, అల్లూరినగర్, సొందిగొల్లగూడెం, వసంతవాడ, గుళ్లవాయి, వేలేరుపాడు గ్రామాలకు భారీగా నష్టం సంభవించింది. కొన్ని గ్రామాల్లో పలు ఇళ్లు వరదలో కొట్టుకుపోయాయి. సహాయక చర్యలు చేపట్టేందుకు వరద ప్రభావిత ప్రాంతాలకు అధికారులు చేరుకునే పరిస్థితి లేకుండా పోయింది. వారంతా వేలేరుపాడులోనే ఉండిపోయారు. దాదాపు 2000 కుటుంబాలు ఎవరి దారిన వారు సురక్షిత ప్రాంతాలకు చేరుకుంటున్నట్లు సమాచారం. గురువారం ఉదయం నుంచి విద్యుత్తు సరఫరా కూడా లేకపోవడంతో సెల్‌ఫోన్లు పనిచేయడం లేదు. దీంతో ఆ గ్రామాల్లో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి. పెద్దవాగుకు గండిపడిన నేపథ్యంలో ప్రాణనష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. విషయం తెలుసుకుని జిల్లా కలెక్టర్ జితేష్, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. గండి పూడ్చేందుకు రూ.20 కోట్ల వరకు ఖర్చవుతుందని జలవనరులశాఖ డీఈ కృష్ణ తెలిపారు. ఘటనాస్థలిని సీఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్ సందర్శించారు.

### ఏపీలో చెరువులు తెగడమే కారణం

ఏపీలోని బుట్టాయిగూడెం మండలంలో పలు చెరువులు తెగడంతో పెద్దవాగుకు భారీగా వరదనీరు చేరింది. రెండుగేట్ల నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండగా ఇన్‌ఫ్లో అనూహ్యంగా 70 వేల క్యూసెక్కులకు చేరింది. దాంతో మధ్యాహ్నం 3గంటల నుంచి కట్ట పైనుంచి వరద ప్రవహించింది. ఏక్షణమైనా ఆనకట్టకు గండిపడుతుందని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అనుకున్నట్లే రాత్రి 7.45 గంటలకు గండి పడింది.

### వరదల్లో చిక్కుకున్న 28 మంది సురక్షితం

అశ్వారావుపేట మండలం నారాయణపురంలోని కట్టమైసమ్మ ఆలయం సమీపంలో 28 మంది వరదలో చిక్కుకున్నారు. వారిలో రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రయాణికులు ఉన్నారు. వీరిలో వేలేరుపాడు వైద్యాధికారిణి అనూష ఉండటంతో ఆమె ఏలూరు కలెక్టర్, పోలవరం ఎమ్మెల్యేకు ఫోన్ చేశారు. అదేసమయంలో హైదరాబాద్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమాచారం అందడంతో వెంటనే సీఎం కార్యదర్శి శేషాద్రితో, మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్‌తో మాట్లాడారు. దాంతో రెండు హెలికాప్టర్లు చేరుకుని మూడు దఫాలుగా 22 మందిని నారాయణపురంలోని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, పోలవరం ఎమ్మెల్యే బాలరాజు సహాయక చర్యలను పర్యవేక్షించారు. బచ్చువారిగూడెం వంతెనపై చిక్కుకున్న మరో ఆరుగురిని ఎన్డీఆర్ఎఫ్ బృందం పడవల ద్వారా బయటకు తీసుకొచ్చింది. వరదలో 20 మేకలు, రెండు ఎద్దులు గల్లంతయ్యాయి. కారు, ఆటో, పది బైక్‌లు చిక్కుకున్నాయి.

వరద పెరుగుతుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని 12 గ్రామాలకు ప్రమాదం పొంచి ఉంది. అవసరమైతే హెలికాప్టర్లు వాడాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలంటూ ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.

## ఏం సాధించారని కాంగ్రెస్ సంబరాలు జరుపుకుంటోంది?

రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏం సాధించారని సంబరాలు
చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఎద్దేవా చేశారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ రుణమాఫీ డ్రామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రైతు భరోసా సదస్సుల పేరుతో జాప్యం చేస్తూ రైతులను అరిగోస పెడతారా? అన్నారు.

## 2019 తర్వాత తొలిసారి జనం మధ్య ప్రయాణించిన జగన్

- మొదటి పేజీ తరువాయి

గురువారం ప్రయాణిం చారు. ఐదేళ్ల తర్వాత ప్రయాణికులతో కలిసి ఇండిగో విమానంలో బెంగళూరు నుంచి గన్నవరం చేరుకున్నారు. భార్య భారతితో కలిసి వచ్చిన ఆయనకు.. మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, అరుణ్‌కుమార్, లక్ష్మణరావు సహా పలువురు నాయకులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డుమార్గంలో తాడేపల్లి నివాసానికి వెళ్లారు.

## రైతన్నకు రుణ విముక్తి

- మొదటి పేజీ తరువాయి

విడతలో 10,84,050 కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. నల్గొండ జిల్లాలో అత్యధికంగా రూ.454.49 కోట్లు మాఫీ అయ్యాయి. జిల్లాలోని 78,463 కుటుంబాలకు చెందిన 83,124 మంది రైతులకు రూ.లక్షలోపు రుణం మాఫీ అయింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అతి తక్కువగా 2,667 కుటుంబాలకు చెందిన 2,781 మంది రైతులకు రూ.12.53 కోట్లు మాఫీ అయింది. నియోజకవర్గాల వారీగా చూస్తే అందోలులో అత్యధికంగా 19,186 కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు రూ.107.83 కోట్లు జమ అయ్యాయి. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఒకే ఒక్క రైతుకు రూ.50,370 మాఫీ అయ్యాయి. కుత్బుల్లాపూర్‌లో 44 మందికి రూ.17 లక్షలు, వరంగల్ తూర్పులో 102 మందికి రూ.38 లక్షలు, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 112 మందికి రూ.42 లక్షలు మాఫీ అయ్యాయి. రాష్ట్రంలోని 32 బ్యాంకులకు చెందిన 4,276 శాఖలు, 9 డీసీసీబీలు, 61 సీడెడ్ సొసైటీల పరిధిలో రుణమాఫీ వర్తింపజేశారు.

### జిల్లాలు, నియోజకవర్గాల వారీగా..

జిల్లాలు, నియోజకవర్గాల వారీగా రైతు కుటుంబాల లబ్ధిదారులు, నిధులు జమ అయిన మొత్తాల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రుణమాఫీలో నల్గొండ, సిద్దిపేట, సూర్యాపేట, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, ఖమ్మం, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలు మొదటి 12 స్థానాల్లో నిలిచాయి. నియోజకవర్గాల వారీగా చూస్తే అందోలు, హుస్నాబాద్, కల్వకుర్తి, దుబ్బాక, కొడంగల్, మునుగోడు, దేవరకొండ, తుంగతుర్తి, నారాయణఖేడ్, ధర్మపురి మొదటి 10 స్థానాల్లో ఉన్నాయి.

## నన్ను హతమారుస్తామంటూ బెదిరింపులు

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ దారుస్సలాంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ముస్లింలతోపాటు దళితులు, బడుగు బలహీనవర్గాల గొంతుకనై వారి సమస్యలపై నినదిస్తున్న తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. దిల్లీలోని తన అధికారిక నివాసంపై పలుమార్లు దాడులు చేశారన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో ప్రచారానికి వెళ్తున్న తనపై ఆరు రౌండ్ల కాల్పులు జరిపిన దుండగుల్లో ఇప్పటివరకు ఎవర్నీ అరెస్టు చేయలేదని.. ఇది దేనికి సంకేతమని ప్రశ్నించారు. అస్సాంలో ముస్లింల జనాభా 40 శాతం దాటిందంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి 34 శాతం మాత్రమే ఉందని చెప్పారు. కేంద్ర సర్కారుతో పాటు భాజపా పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను అణచివేసే కార్యక్రమాన్ని పథకం ప్రకారం కొనసాగిస్తున్నారన్నారు. మహారాష్ట్రలో మసీదులను కూల్చివేస్తున్నారని, ముస్లింల ఇళ్లపై దౌర్జన్యాలు సాగిస్తున్నారని ఆరోపించారు.

## సిల్క్, టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయండి

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. తన ప్రతిపాదనకు గిరిరాజ్‌సింగ్ సానుకూలంగా స్పందించారని, త్వరలో అమరావతికి వచ్చి.. అన్ని అంశాలపై చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు సత్యకుమార్ తెలిపారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలిసి రుషికొండపై జరిగిన పర్యావరణ ఉల్లంఘనల గురించి చెప్పినట్లు పేర్కొన్నారు. రూ. వందల కోట్ల ప్రజాధనం వెచ్చించి ఒక కుటుంబం కోసం ప్యాలెస్ కట్టారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉన్న విషయాన్ని తెలిపినట్లు వెల్లడించారు. రాష్ట్ర రాజధాని అమరావతికి అనుసంధానమయ్యే జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందించాలని కోరానని, అందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్రంలో గత అయిదేళ్లలో జరిగిన విధ్వంసం తన దృష్టికి వచ్చినట్లు ఆయన వ్యాఖ్యానించారని చెప్పారు. భాజపా సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌ను కలిసి రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వ పనితీరు, రాజకీయ పరిస్థితుల గురించి చర్చించినట్లు వివరించారు.

## కుక్కల దాడులను ఎలా నియంత్రిస్తారో చెప్పండి?

- మొదటి పేజీ తరువాయి

దాడుల నివారణ జరగాలని, అదెలా చేస్తారో చెప్పాలని నిలదీసింది. కుక్కలకు స్టెరిలైజేషన్ చేసినంత మాత్రాన దాడులు ఆగవని వ్యాఖ్యానించింది. మంగళవారం కూడా ఓ చిన్నారి కుక్కల బారినపడ్డారంది. నిపుణులతో చర్చించి పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి సూచించింది. తగిన చర్యలు తీసుకోని పక్షంలో ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించింది. వీధికుక్కల నియంత్రణకు సరైన చర్యలు చేపట్టడంలేదని, వాటికి వ్యాక్సినేషన్ చేయడంలేదని, సరైన ఆహారం లేక అవి మనుషులపై దాడులు చేస్తున్నాయంటూ హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన ఎం.ఇ.విక్రమాదిత్య ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. గత ఏడాది ఫిబ్రవరి 19న బాగ్అంబర్‌పేటలో కుక్కల దాడిలో పాఠశాల విద్యార్థి మృతిపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని ప్రజాప్రయోజన వ్యాజ్యంగా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ అనుమమ్ త్రిపాఠి వర్సెస్ కేంద్రం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను, యానిమల్ బర్త్ కంట్రోల్ నిబంధనలను అమలు చేస్తున్నామన్నారు. ఈ నిబంధనల ప్రకారం కుక్కలకు స్టెరిలైజేషన్, ఇమ్యునైజేషన్ చేసి మళ్లీ అదే ప్రాంతంలో వదిలిపెట్టాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో 3.79 లక్షల కుక్కలు ఉన్నట్లు తెలిపారు. కుక్కల దాడులపై ప్రభుత్వమూ ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు. జంతు సంక్షేమ సంఘాలతో చర్చలు జరిపి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరో న్యాయవాది వేణుమాధవ్ సైతం వాదనలు వినిపించారు.

# సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం.

- ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ ప్రశంస.
- శ్రీ విద్యా భ్యాస పాఠశాలకు రెండున్నర క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్న సింగరేణి కార్మికుడు ఎండి అహ్మద్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తి దాయకమని మణుగూరు ఏరియా ఎస్ టు జి ఎం డి శ్యాంసుందర్ ప్రశంసించారు, స్థానిక ఓసి-2 రిలే సి డంపర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎండి అహ్మద్ తమ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాలవెలుగు) పాఠశాలకు గురువారం రెండున్నర క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, పనిపట్ల అంకిత భావంతో పాటు సాటి వారిని ఆదుకోవాలనే తలంపు ఉన్న అహ్మద్ ను సహకరిస్తున్న ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు, మణుగూరు సమీప గ్రామాలకు చెందిన ఆదివాసి గిరిజన మరియు అనాథ పిల్లలను, బాల కార్మికులను చేరదీసి వారికి చదువు తోపాటు కళలు, క్రీడలలో తగు శిక్షణ ఇచ్చి ప్రవేశ పరీక్ష ద్వారా ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చేర్పించే వరకు పాఠశాల నిర్వాహకులు ఏ రకంగా కష్టపడుతున్నారు, అనే అంశంపై ఆయన నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు, సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా సమన్వయంతో సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అందిస్తున్న ప్రధాన సహకారం తోటే ఈ మహా యజ్ఞం కొనసాగించ గలుగుతున్నామని ఆయన తెలిపారు, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ఆయన అందరిని అభినందించారు, దాతలు అందిస్తున్న సహకారంతో విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన చిన్నారులకు శుభ ఆశీస్సులు అందజేశారు, ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్ పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది సుహాసిని దేవి, స్వాతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**

గిరిజన సహకార సంస్థ హైదరాబాద్ వారి 80 జీవో ప్రకారము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, గిరిజన ప్రైమరీ కోపరేటివ్ సొసైటీ (జిసిసి) లలో పనిచేయుచున్న సేల్స్ మేన్లు, ఎం సి డబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

గురువారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో జిసిసి అధికారులు మరియు సేల్స్ మెన్ కమిటీ సభ్యుల సమక్షంలో, జిసిసి పరిధిలోని ఐదు సొసైటీలలోని డిఆర్ డిపోలలో పనిచేయుచున్న సేల్స్ మేన్లు, ఎం సి డబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్ల తో కలిపి 35 మంది సిబ్బంది పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయవలసి ఉండగా 25 మందిని బదిలీ చేశామని, ఈ బదిలీల ప్రక్రియలో వికలాంగులు మరియు మెడికల్ పరంగా ముందుగా ప్రాధాన్యత ఇచ్చి కౌన్సెలింగ్ ద్వారా బదిలీ చేశామని అన్నారు. ఈ బదిలీల లో 18 మంది సేల్స్ మేన్ లు, 05 ఎం సి డబ్ల్యూ వర్కర్లు, 02 డ్రైవర్లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేశామని అన్నారు. ఈ బదిలీల ప్రక్రియ ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సిబ్బంది కోరుకున్నచోట బదిలీలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎంజిసిసి దావీదు, జిసిసి మేనేజర్లు లక్ష్మాజి, నరసింహారావు, అకౌంటెంట్లు దీప్లాల్, భూషయ్య, లక్ష్మణ్ డ్రైవర్లు, సేల్స్ మెన్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**అత్యవ సరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి : ఎస్పీ రోహిత్ రాజు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి ఇప్పటికే జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కూతురు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సాయం.

- విద్యార్థులకు సహాయ పడమని కోరిన కౌన్సిలర్ విద్యార్థులకు సాయం అందజేసిన సింగరేణి ఉద్యోగి.
- విద్యార్థులకు సాయం పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**కొత్తగూడెం మండల పరిధిలోని చిట్టి రామవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మన తండా వాసి అయిన సింగరేణి బెల్లంపల్లి ఉద్యోగి భూక్య రాంబాబు అశ్వని భాయ్ దంపతుల కూతురు పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం అందజేస్తూ తమ కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో విద్యార్థులకు బ్యాగులు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అలాగే అంగన్వాడి పిల్లలకు సహాయం చేయమని అడగానే తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా సుమారుగా పదివేల రూపాయలతో విద్యార్థిని విద్యార్థులకు కావలసిన బ్యాగులు, పెన్నులు, పెన్సిల్లు, పలకాలు, రబ్బర్లు, చాక్ మార్క్, కం బాక్స్, సామాగ్రిని సహాయం చేసినందుకు పాఠశాల మరియు గ్రామం తరపున సింగరేణి ఉద్యోగి అయిన భూక్య రాంబాబు అశ్విని భాయ్ దంపతుల కూతురు పుట్టినరోజు జరుపుకుంటున్న భూక్య లక్ష్మి శ్రీ బాయ్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తో పాటు ప్రత్యేక మైన అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లిప్రభుత్వ పాఠశాల టీచర్స్ ఉష, సుందరి, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, తులసి బాయ్, ఆర్ పి కావేరి, 2 ఇంక్లైన్ మాజీ సర్పంచ్ నగేష్, బానోతు చందర్, భూక్య హాసిలి, గ్రామ పెద్దలు అమ్ములు, రంగమ్మ, కిష్ట ,జోదియా, మూడు రమేష్, బాబు సింగ్, లక్ష్మణ్, రాంప్రసాద్, పద్మ ,ఈశ్వరి, మంగమ్మ, పిల్లలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పట్టణంలో బస్ షెల్టర్స్ నిర్మాణం చేపట్టాలి.

- దుర్శ్యాల సుధాకర్.
- (సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి).



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టి, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్శ్యాల సుధాకర్ విజ్ఞప్తి చేశారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మణుగూరు మండలం అత్యధిక జనాభా ఉన్నటువంటి ప్రాంతం సుమారు మండలంలో 50 వేల మంది నివాసం ఉంటున్నటు వంటి ప్రాంతం. నియోజకవర్గానికి హెడ్ క్వార్టర్, కావడంతో ఎక్కువగా రావడానికి. బయట మండలాలకు వెళ్లాలన్న, చుట్టు పక్కల ఉన్నటువంటి గ్రామాల ప్రజలు వ్యాపారాలకు మణుగూరు పట్టణాని కి రావాల్సి ఉంటుంది , మణుగూరు పట్టణ ప్రజలు బయటకు వెళ్లాలన్న సరైన బస్సు షెల్టర్ నిర్మాణం లేదు , చదువుకోడానికి విద్యార్థులు, సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే, ప్రయాణికులకు ,విద్యార్థులకు అనువుగా బస్ షెల్టర్స్ నిర్మాణం లేదని ,సురక్ష బస్టాండ్ దగ్గర ఎక్కాలని, అక్కడి నుండి మధ్యలో సిపిఐ కార్యాలయం ( వేణు రెస్టారెంట్), దగ్గర స్టాప్ ఉందని, కానీ బస్ షెల్టర్ ఏమీ లేదని, అక్కడనుండి అంబేద్కర్ సెంటర్లో. టీ స్టాల్ దగ్గర గతంలో బస్సు షెల్టర్ నిర్మాణం ఉండేదని, రోడ్డు వెడల్పులో భాగంగా బస్ షెల్టర్ నిర్మాణం తీసివేయడం జరిగిందని, అప్పటినుండి ప్రయాణికులు , విద్యార్థులకు, ఇబ్బందిగా మారిందని, ఎండాకాలం ఎండలో ఉండాలంటే ఇబ్బందికరంగా, నేడు వర్షాకాలం కావడంతో ప్రయాణికులు షాపుల ముందు నిల్చలేక వర్షాల్లో తడిచి చెట్ల కిందనే నిలబడి ఇబ్బందులు పడుతున్నారని ,ప్రయాణికులు ఈ విషయం పై ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందన కరువైందని, ఎండలో ఎండుతూ వానలో తడుస్తూ ప్రయాణికులు విద్యార్థులు అనేక అగచాట్లు పడుతున్నారని, దీనికి సంబంధించినటువంటి మున్సిపల్ కమిషనర్ , తాహసిల్దార్, ఎంపీడీవో దృష్టి సారించాలని , ఆర్టీసీ డిఎం కూడా చొరవ చూపాలని పట్టణ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని, వెంటనే బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టగలరని ప్రభుత్వాన్ని ,అధికారులని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొందే కుటుంబరావు, కార్యవర్గ సభ్యులు తోట రమేష్, ఎస్వీ నాయుడు, జక్కుల రాజబాబు, కొత్తపల్లి సీతారాములు ,చింతల దశరథ0, కన్నెబోయిన ప్రసాద్, ఆదర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.లి

# యూత్ లీడర్లు కు ఇదే మా పిలుపు.

**యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతిరాల సుధీర్ కుమార్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**తెలంగాణ యూత్ కాంగ్రెస్ లో జాయిన్ అవ్వండి మరియు పోరాటం లో ఒక భాగమే భవిష్యత్ కు రూపం ఇవ్వండి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య ఆదేశాల మేరకు భద్రాచలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చింతిరాల సుధీర్ పత్రిక ప్రకటన విడుదల చేయడమైనది..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మండలం స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది కావున ఉత్సాహ వంత మైన యువకులు అత్యధికంగా ఈ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పాల్గొనవలసింది గా విజ్ఞప్తి చేయడమైనది. రాహుల్ గాంధీ కార్యకర్తల నుండి నాయకులని కార్యకర్తలే నాయకులను ఎన్నుకునే విధంగా ఈ ఎన్నికల విధానాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నాయకుల యొక్క అనుచరులు మాత్రమే పదవులకు అర్హులు కారని కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరైనా సరే నాయకులు గా ఎదగడానికి ఒక నిర్దిష్టమైనటు వంటి విధానాన్ని ఏర్పాటు చేసి నాయకత్వ లక్షణాలు కలిగిన కార్యకర్తల నుండి నాయకులు రావాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించిన రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. యువత పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు..

కొత్తగూడెం మండల పరిధిలోని చిట్టి రామవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మన తండా వాసి అయిన సింగరేణి బెల్లంపల్లి ఉద్యోగి భూక్య రాంబాబు అశ్వని భాయ్ దంపతుల కూతురు పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం అందజేస్తూ తమ కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో విద్యార్థులకు బ్యాగులు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అలాగే అంగన్వాడి పిల్లలకు సహాయం చేయమని అడగానే తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా సుమారుగా పదివేల రూపాయలతో విద్యార్థిని విద్యార్థులకు కావలసిన బ్యాగులు, పెన్నులు, పెన్సిల్లు, పలకాలు, రబ్బర్లు, చాక్ మార్క్, కం బాక్స్, సామాగ్రిని సహాయం చేసినందుకు పాఠశాల మరియు గ్రామం తరపున సింగరేణి ఉద్యోగి అయిన భూక్య రాంబాబు అశ్విని భాయ్ దంపతుల కూతురు పుట్టినరోజు జరుపుకుంటున్న భూక్య లక్ష్మి శ్రీ బాయ్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తో పాటు ప్రత్యేక మైన అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లిప్రభుత్వ పాఠశాల టీచర్స్ ఉష, సుందరి, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, తులసి బాయ్, ఆర్ పి కావేరి, 2 ఇంక్లైన్ మాజీ సర్పంచ్ నగేష్, బానోతు చందర్, భూక్య హాసిలి, గ్రామ పెద్దలు అమ్ములు, రంగమ్మ, కిష్ట ,జోదియా, మూడు రమేష్, బాబు సింగ్, లక్ష్మణ్, రాంప్రసాద్, పద్మ ,ఈశ్వరి, మంగమ్మ, పిల్లలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితమైతేనే సమస్యలకు పరిష్కారం.

**సమిష్టి నిర్ణయాలతో సంఘాన్ని బలోపేతం చేయాలి.**

**చికెన్ షాప్స్ అసోసియేషన్ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),,జూలై 18,**చిరువ్యాపారులు చేసుకొని జీవనం సాగించే వారు సంఘటితంగా ఉంటేనే వారు ఎదుర్కొంటున్న సమస్యల కు పరిస్కారం లభిస్తుందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో గురువారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ చికెన్ షాప్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవన నిర్మాణరంగ సంక్షేమ చట్టం తరహాలో చిరు వ్యాపారుల కోసం సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలనీ ఏఐటీయూసీ అనాదిగా పోరాడుతోందని తెలిపారు. ఏఐటీయూసీ, సిపిఐ పోరాటాల ఫలితంగానే కార్మికవర్గానికి, ఉద్యోగులకు అనేక హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయని, కార్మికులు, ఉద్యోగులు అనుభవిస్తున్న ప్రతి హక్కు, సౌకర్యం వెనుక ఏఐటీయూసీ, సిపిఐ కృషి ఉందని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, బ్యాంకుల ద్వారా వ్యాపారాభివృద్ధి రుణాలు అందజేయాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో చిరు వ్యాపారులకు, కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు సమిష్టి నిర్ణయాలతో తమ సంఘాలను బలోపేతం చేయాలనీ, సంఘాల నాయకులు కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, కౌన్సిలర్ బోయిన విజయకుమార్, నాయకులు నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, చిరు వ్యాపారులు, కార్మికులు ఎస్ కె మహబూబ్, ఎండి హబీబ్, నాసర్, బోయపాటి శ్రీను, జగన్, కుమార్, సాదిక్, రాంబాబు, ఎస్ కె ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కార్యాలయం ముందు వివోఏ ఆశల నిరసన.....

● అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తం ఎమ్మెల్యే హామీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు తమ డిమాండ్ల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన వివో ఏ,లు ఆశా ,కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు క్యాంప్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారి వినతి పత్రాన్ని స్వీకరించినారు అనంతరం ఎమ్మెల్యే తెల్లం మాట్లాడుతూ వివో ఏలు అతి తక్కువ వేతనం కేవలం 5000 రూపాయలకే పనిచేయటం చాలా బాధాకరమని అలాగే ఆశా కార్యకర్తలు కూడా 24 గంటలు పని చేస్తున్నారని వారి సమస్యల మీద నాకు పూర్తి అవగాహన ఉందని నేను గతంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేసినప్పుడు వారి ఇబ్బందులు స్వయంగా పరిశీలించి నానని వారి సమస్యలపై ఈనెల 24 నుండి జరగబోవు అసెంబ్లీ సమావేశాల్లో తప్పని సరిగా ఈ సమస్యలను ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. అనంతరం ఆశ వివో ఏ లను ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వివోఏలు ఆశాలు అనేక రోజులు సమ్మె చేసి ఆ సమ్మె సందర్భంగా ఆనాటి ప్రభుత్వం ఇచ్చినటు వంటి వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఆనాడు అనేక శిబిరాలకి కాంగ్రెస్ నాయకులు వచ్చి మేము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు అని కావున తక్షణమే వివో ఏ లను ఆషా కార్యకర్తలను రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, రావలసిన బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలని ,పని భారం తగ్గించాలని , డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నందున వీటిని వెంటనే ఆనాడు వాగ్దానం చేసిన ఈ ప్రభుత్వం అమలు జరపాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 24 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వీరి ఎజెండాల ను పెట్టి చర్చించి పరిష్కరించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏ ల జిల్లా ట్రెజరర్ చంద్ర లీల భద్రాచలం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి చర్ల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ మీన ఆశ బాధ్యులు అలివేలు వెంకట నరసమ్మ సిఐటియు నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాల కల్పనకు కృషి.

● ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని కలిగించాలి.
● కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
● జూనియర్ కళాశాలలో రోడ్డు, బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాని, ఇప్పటికే నియోజకవర్గంలోని కళాశాలలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబులు, నూతన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు, ఏర్పాటు చేయనున్న తాగునీరు బోరుకు గురువారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందనే నమ్మకాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల్లో కల్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులే చదువుతారని భావన తొలిగినప్పుడే ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతం అవుతాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, పాలిటెక్నిక్, ఐటిసి, జూనియర్, డిగ్రీ కళాశాలు, పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాలు నిర్మించేందుకు, సౌకర్యాల కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రికి, ఉన్నతాధికారుల కు లేఖలు అందించామని తెలిపారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటు లోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ రాము, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, వైస్ ప్రిన్సిపల్ జాస్తి రమేష్ బాబు, నాయకులు వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, జర్పుల ఉపేందర్, ఖయూమ్, లెక్చరర్లు, సిబ్బంది బండి వెంకటేశ్వర రావు సముద్రాల శ్రీనివాస్ బండి లక్ష్మణ్, శ్రీరాములు, నరసింహారావు, శ్రీనివాస్, హసీనా, అనిత, శంకర్, మేరీ, శంకర్, రాజేందర్, హీనకనకవల్లి, జానీ, శిరీష, గిరి, శ్రీరాములు, రాజా రామ్, రాజు, అచ్యుతరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా మడేలయ్య ఉత్సవాలు

● కొల్లాపూర్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు తిప్పరాజుల శ్రీనివాస్





**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ మండల కేంద్రంలో గల మడేలయ్య స్వామి వారి ఉత్సవాలలో భాగంగా డప్పు వాయిద్యాలతో స్వామి వారిని ఘనంగా కొల్లాపూర్ పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు తిప్పరాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మడేలయ్య స్వామిని రజక వృత్తి దారులు తమ కుల దైవంగా భావించి ప్రతి ఏటా రజక వృత్తిదారులందరం కలిసి భక్తి శ్రద్ధలతో పూజించి డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా కొల్లాపూర్ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు టి నరసింహ, సత్యనారాయణ, కే స్వాములు, బెక్కెం వెంకటస్వామి, ఆర్ శివ శంకర్ కార్యదర్శి టి పరశురాముడు, కోశాధికారి టి శేఖర్, ఉపాధ్యక్షులు టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకూడదు






● దాతల సహకారంను సద్వినియోగం చేసుకోవాలి
● కొడారి వెంకటేష్
● సామాజిక కార్యకర్త

**సి కే న్యూస్ (సంపత్) జులై 18:**గ్రామీణ విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కీ! శే! బెజ్జంకి వెంకట నర్సింహ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన వారసులు అందించే మెరిట్ స్కాలర్ షిప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు.గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరిట్ విద్యార్థులకు,గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహ రెడ్డి వారసులు బెజ్జంకి నరోత్తంరెడ్డి, బెజ్జంకి మాణిక్ రెడ్డి,సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్న లు అందించిన యాబది వేల రూపాయల నగదును నల్గురు విద్యార్థులకు (ఒక్కొరికి పన్నెండు వేల ఐదు వందలు) అందజేశారు.ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్ షిప్ లు అందించి, విద్యార్థులను ప్రోత్సహించే దాతలకు ఆయన అభినందనలు తెలిపారు.విద్యార్థులు దాతల సహకారంను సద్వినియోగం చేసుకుని, %శ్రీ%ప్రయోజకులు కావాలని ఆయన కోరారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయుల ఆద్వర్యంలో సన్మానం చేశారు.పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ డి. కృష్ణవేణి అద్యక్షతన జరిగిన సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కొండ మడుగు బాలమణి, మెరిట్ స్కాలర్ షిప్ దాతలు సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్న, కుమారి రుచిక, గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల నాయకులు మచ్చ ఉపేందర్,మెరిట్ స్కాలర్ షిప్ లు పొందిన విద్యార్థులు చందన,వైశాలి,శ్రవంతి,అభిలాష్,బస్వాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత నందించడం ప్రభుత్వం భాధ్యత.

● కళ్యాణలక్ష్మి పథకం ఆడపిల్లల జీవితాలకు భరోసా.
● కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
● 160 మంది లబ్దిదారులకు 1.60కోట్ల విలువగల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 18,**కొత్తగూడెం : పేద కుటుంబాలకు, పేదింటి ఆడపిల్లల భవిష్యత్తుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం భరోసా అని, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఈ పథకం మనోధైర్యాన్ని కల్పిస్తుందని, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో ఎంపికైన 160 లబ్దిదారులకు రూ.1,60,18,560ల విలువగల చెక్కులను గురువారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒకింత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి అర్హులైన వారికి కూడా తులం బంగారం అందించే విదంగా చెర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు దరఖాస్తుల లోటుపాట్లు సరిచేసి అందరికి పథకం అమలయ్యే విదంగా చొరవ తీసుకోవాలని సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 46 మంది లబ్దిదారులకు, కొత్తగూడెం మండలంలో 76 మందికి, చుంచుపల్లి మండలంలో 30 మందికి, సుజాతనగర్ మండలంలో 8 మందికి ఈ పథకం మంజూరైనట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసికోవాలని కోరారు, చెక్కులు అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి చుంచుపల్లి తహసిల్దార్ కృష్ణ, కొత్తగూడెం తాసిల్దార్ దొడ్డ పుల్లయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత రావు, సుజాత నగర్ ఎంపీపీ పద్మావతి, చుంచుపల్లి మండల ఎంపీపీ శాంతి, లక్ష్మీదేవిపల్లి మండలం ఎంపీపీ సోనీ, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ ధర్మారాజు, వార్డు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# ఆశా లకు ఫిక్సుడు వేతనం18 వేలు ఇవ్వాలి

డి. ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు






**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి స్థానిక రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయ అధికారి రమేష్ కి ఇవ్వడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పిక్సుడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చిందనీ ఆశా ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని చెప్పిందనీ. ఆశల అంశాలను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ శాఖ కమిషనర్ కరోనా రిస్క్ అలవెన్స్, పిఆర్సి, ఏరియర్స్, 50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చుల కోసం 50 వేల రూపాయలు ఇస్తామని హామీలు ఇవ్వడం జరిగింది, కాబట్టి ఈ హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, గౌరమ్మ రాణి,సునీత,మమతా,కరుణ శివ లీలా, శారద, ఒకలా దేవి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు

# గోడౌన్ ముందు గుంతలు పూడ్చమంటే రాతి బండలు వేశారు

## సీఈఓ గారు గోడౌన్ నుండి మందు కట్టలు తీసుకు వెళ్ళేది ఎట్లా



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య జులై 18:**మఠంపల్లి మండల కేంద్రంలోని పిఎసిఎస్ గోడౌన్ మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో ఉన్నది. అట్టి గోడౌన్లో మండల రైతులకు మందు కట్టలు అక్కడనుండి రైతులు కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్తుంటారు గత కొంతకాలం నుండి ఆ యొక్క గోడౌన్ నుండి మెయిన్ బజార్ వరకు గుంతలు ఏర్పడడం వల్ల రైతులు మందు కట్టలు తీసుకువెళ్లాలంటే నానా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. వర్షాలు సమీపిస్తున్న తరుణంలో రానున్న రోజుల్లో అదే గోడంలోకి మరల మందు కట్టలు దిగుమతి కావడం జరుగుతుంది చిన్న వర్షానికి గుంతలు పడి నీళ్లు నిల్వ ఉండటం వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి .అట్టి విషయాన్ని పలుమార్లు వారి దృష్టికి రైతులు తీసుకెళ్లడం జరిగింది. గత నాలుగు రోజుల క్రితం పిఎసిఎస్ సీఈవో ఆ గుంతలలో మరియు గోడౌన్ సముదాయంలో పెద్దపెద్ద నాప బండలు తీసుకొచ్చి వేయడం వల్ల అటు నుండి బైకులు కాదు కదా నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉన్నదని ఇట్లాంటి బండల మీద నుండి మేము మందు కట్టలు ఎలా తీసుకువెళ్లాలి అని ముందు వేసిన బండలను చూస్తే ఇంతకుముందు ఉన్న గుంతలే నయం కదా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వాటిపై మట్టిని పోసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజల కోరుతున్నారు.

# అనంతసాగర్ గ్రాల భూమి లో అక్రమ తవ్వకాలు జీవక కంపెనీ యజమాన్యం






**చేగుంట జులై 18 సికే న్యూస్ రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )** చేగుంట మండలం అనంతసాగర్ గ్రామం అనంతసాగర్ గ్రామ శివారులో గల జీవిక ఇండస్ట్రీస్ సర్వేనెంబర్ 402 గతంలో లావాని పట్టా పొలాన్ని 12 ఎకరాలు కొనుగోలు చేశారు దాన్ని ప్రభుత్వం అనంతసాగర్ గ్రామానికి కేటాయించగా ఇట్టి భూమిలో సర్కారి వాళ్లు క్రీడ ప్రాంగణాన్ని పల్లె ప్రకృతి వనాన్ని పనికార పథకాన్ని గత మూడు నాలుగు సంవత్సరాలుగా కొనసాగించారు ఈ 402 సర్వే నెంబర్ గల స్థలంలో గతంలోనే జీవిత ఇండస్ట్రీస్ ఎలాంటి అనుమతులు లేకుండా కంపెనీని నిర్మించారు ఇదేంది ఇదేమీ న్యాయమని గ్రామస్తులు అడ్డుకోగా గతంలో ఉన్నతాధికారులకు లంచాలు ఇచ్చి కంపెనీని నడిపించారు ఇప్పుడు మిగతా ఎనిమిది ఎకరాలలో కంపెనీ నిర్మాణానికి జెసిబి తో పని ప్రారంభించగా గ్రామస్తులు అడ్డుకున్నారు ఇదెక్కడి న్యాయమని గ్రామస్తులు నిలదీయగా మాకు టీజీ డబల్ ఐ సి నుండి పర్మిషన్స్ ఉన్నాయని తప్పుడు డాక్యుమెంట్స్ తో బెదిరిస్తున్నారు దీనికై గ్రామస్తులు పై అధికారులకు ఫిర్యాదు చేయగా చెవిన పట్టినట్టు వ్యవహరిస్తున్నారు నాకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నామని గ్రామస్తులు బెదరబోయిన సిద్ధిరాములు ముత్యాలు రవీందర్ శంకర్ శ్రీరాములు దుర్గయ్య బిక్షపతి రమేష్ తదితరు గ్రామస్తులు మాట్లాడుతూ న్యాయం కావాలని కోరుతున్నారు

# జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలు పై అన్ని బ్యాంకులు అధికారులతో సమీక్ష సమావేశం.



● నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జులై 18,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలుపై అన్ని బ్యాంకుల అధికారులతో గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో లక్ష రూపాయలు లోపు రుణాల మాఫీ క్రింద 28018 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. గురువారం గుర్తించిన లబ్ధిదారులందరికీ తమ యొక్క బ్యాంక్ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని బ్యాంకుల అధికారులు రుణమాఫీ డబ్బులను రైతులకు అందించాలని మరే ఇతర రుణముల కు ఈ డబ్బులను నిలుపదల చేయరాదని బ్యాంక్ అధికారుల ను ఆదేశించారు. అదేవిధంగా రైతులు రుణమాఫీ పథకం డబ్బులను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణమాఫీ పథకం కింద భూమి కలిగి ఉన్న రైతు ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. 12-12-2018 వ తేదీన లేదా ఆ తర్వాత మంజూరు అయినా లేక రెన్యువల్ అయినా రుణాలకు మరియు 09-12-2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా లక్ష రూపాయల లోపు రుణాలు అన్నీ మాఫీ అవుతాయని తెలిపారు. పంట రుణమాఫీ పథకం గురించి సందేహాలు, ఇబ్బందుల పరిష్కారానికి పరిష్కార విభాగము ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు తమ ఇబ్బందులను ఈ పరిష్కార విభాగంలో పరిష్కరించు కోవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా హెల్ప్ డెస్క్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రాజేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ 7416442798 మరియు అశోక్ కుమార్ వ్యవసాయ అధికారి 9550226672 సంప్రదించి రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి మరియు అన్ని బ్యాంకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో అంబరాన్ని అంటిన సంబరాలు




**సీకే న్యూస్ వేములపల్లి జులై 18:**2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని 7 నెలల నిర్ణయాత్మక కృషితో గురువారం రైతు రుణమాఫీని లక్ష రూపాయలు ఉన్నటువంటి రుణాన్ని మాఫీ చేయడంతో రైతుల కళ్ళల్లో ఆనందోత్సవాలు నింపుకున్నారు. ఈ సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి డిజె సౌండ్లతో రైతు వేదిక వద్దకు ర్యాలీ నిర్వహించి రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించినటువంటి వీడియోకాన్ కాన్ఫరెన్సో పాల్గొనారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 2014 నుండి 2023 వరకు ఉన్నటువంటి కెసిఆర్ నాయకత్వంలోని
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోనే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని కూడా చేయలేకపోయిందని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలల వ్యవధిలోనే రైతుకి రెండు లక్షల రుణమాఫీ చేయడం ద్వారా రాష్ట్రంలోని రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, సీఈఓ రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావు ఎల్లారెడ్డి, వ్యవసాయ అధికారులు నితిన్, రుచేంద్రమని, రేగటి రవీందర్ రెడ్డి, నాగవెల్లి మధు,బుసిరెడ్డి వెంకట్ రెడ్డి, పుట్టల పెద్ద వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, పల్లా వెంకన్న, మరియు వివిధ గ్రామాల మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా మసనం శ్రీను జన్మదిన వేడుకలు




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జూలై18:**చౌటుప్పల్ మున్సిపాలిటీ 10, 11 వార్డులో మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం వేడుకల ఘనంగా సాగాయి. చౌటుప్పల్ మున్సిపాలిటీ లో పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు. మసనం శ్రీను జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొచ్చిన కేక్లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా చౌటుప్పల్ మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, సబిత, మమత, వేణు, ఎరసాని నందు యాదవ్, ఎండి ముషీర్, ఎండి మునీర్, రాపర్తి సైదులు,గోశిక స్వామి, ఆకుల రవి, బోనకుర్తి రాజు, రాపర్తి వెంకటేష్, చింతకింది మల్లేష్, ఎండి ఖలీల్, ఎండి అరిఫ్, జాఫర్, ఇస్మాయిల్, అబ్బాస్, శానూర్, పాటు పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు మసనం శ్రీను కు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు.

**అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు వస్తువులు పంపిణీ**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను జన్మదినం సందర్భంగా మున్సిపాలిటీ 10 వార్డులో అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, పలకలు, వాటర్ బాటిల్స్, ప్లేట్స్, పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

# ధర్మసాగర్ లో రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ సంబరాలు




**సీకే న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జులై 18:**ధర్మసాగర్ మండల కమిటీ అధ్యక్షులు గుర్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో శుభదాయకమని ధర్మసాగర్ లో ఉన్నటువంటి రైతులందరూ అమరవీరుల స్తూపం దగ్గర టపాసులు పేల్చి, రైతు వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు చెప్పినటువంటి రైతు రుణమాఫీ ఈ విషయాన్ని తప్పకుండా పాటించిందని, రైతులందరూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రైతు వేదికలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ధర్మసాగర్ మండల కమిటీ అధ్యక్షులు గుర్రప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు నిలబెట్టుకున్నదని, ప్రతి ఒక్కరూ ఇతర పార్టీలు కూడా గమనించాలని అధికారం కోసం ఎన్నో విషయాలు చెప్పి మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీ ని వదులుకున్నదని ,అటువంటి టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు తెలంగాణ లో ఉన్నటువంటి ప్రతి నిరుద్యోగులైనటువంటి ,ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మోసం చేసిందని, అటువంటి పార్టీకి చెమర గీతం పాడి ఓటమి చవిచూపెట్టిందని, అదే కన్నతల్లి లాంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నమ్మి అధికారం ఇచ్చినటువంటి ప్రజలందరికీ మేలు చేస్తుందని ఈ పార్టీని కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిందని అదేవిధంగా ఇచ్చినటువంటి మాటకు కట్టుబడి ఉండి పేద ప్రజల గుండెల్లో చిరు దీపమై వెలిగిందని ,తెలియపరుస్తూ, జూలై 18 తారీకు రోజున లక్ష రూపాయలు, ఉన్నటువంటి వారికి రుణమాఫీ చేస్తూ, ఆగస్టు నెలలో కూడా 2 లక్షల ఉన్నటువంటి వారి కి కూడా రుణమాఫీ చేస్తున్నదని ,అది ప్రజలందరూ గమనించాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ ఎంపిటిసి, జడ్పిటిసి ,స్థానిక సంస్థల కూడా స్థానం కల్పించి ఉండాలని, రైతులు, ప్రజలు ,అనుకున్నటువంటి కోరికలు కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహాగా కమిటీ సభ్యులు , కోఆపరేటివ్ నెంబర్లు, జిల్లా నాయకులు ,మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు మొదలైనటువంటి వారు కి అండగా ఉంటుందని తెలియపరుస్తూ, రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# రైతు నేస్తం -రైతు రుణమాఫీ విడుదల సీఎం మంత్రివర్గానికి పాలాభిషేకం నిర్వహణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 18.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి. జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే మరియు జిల్లా అధికారులు మండలాధికారులు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది మరియు మండలంలోని దాదాపు వెయ్యి మంది రైతు రుణమాఫీ అర్వత పొందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర . బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి .సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రివర్గం మంత్రులకు పాలాభిషేకం చేసినారు వారితోపాటు రైతులు చాలా మంది పాల్గొని పాలాభిషేకం నిర్వహించి రైతు వేదిక దగ్గర వీడియో కాన్ఫరెన్ను రైతులు చూసి సంతోష్ వ్యక్తం పరిచినారు. ఎమ్మెల్యే పాలాభిషేకం చేసిన తర్వాత రైతు వేదిక దగ్గరికి ఎడ్ల బండి పైన ప్రయాణిస్తూ రుణమాఫీ ప్రచారం నిర్వహిస్తూ బయలుదేరినారు. ఎడ్ల బండిని మాజీ ఎంపీటీసీ వంగాల అశోకు గౌడ్ నడిపినారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు కాంగ్రెస్ మండల నాయకులు పాశం సత్తిరెడ్డి కనకాల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ జెడ్పిటిసి వాకిడి పద్మ అనంతరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ వంగాల అశోక్ గౌడ్. బొడిగె నరసింహ. గుర్రం లక్ష్మారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ కాసుల వెంకన్న గరిసె రవి పాలకూర్ల వెంకటేశం సామరామిరెడ్డి పాల్గొన్నారు.

# వలిగొండ రైతు వేదికలో రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 18.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి. జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే మరియు జిల్లా అధికారులు మండలాధికారులు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది మరియు మండలంలోని దాదాపు వెయ్యి మంది రైతు రుణమాఫీ అర్వత పొందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర . బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి .సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రివర్గం మంత్రులకు పాలాభిషేకం చేసినారు వారితోపాటు రైతులు చాలా మంది పాల్గొని పాలాభిషేకం నిర్వహించి రైతు వేదిక దగ్గర వీడియో కాన్ఫరెన్ను రైతులు చూసి సంతోష్ వ్యక్తం పరిచినారు. ఎమ్మెల్యే పాలాభిషేకం చేసిన తర్వాత రైతు వేదిక దగ్గరికి ఎడ్ల బండి పైన ప్రయాణిస్తూ రుణమాఫీ ప్రచారం నిర్వహిస్తూ బయలుదేరినారు. ఎడ్ల బండిని మాజీ ఎంపీటీసీ వంగాల అశోకు గౌడ్ నడిపినారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు కాంగ్రెస్ మండల నాయకులు పాశం సత్తిరెడ్డి కనకాల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ జెడ్పిటిసి వాకిడి పద్మ అనంతరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ వంగాల అశోక్ గౌడ్. బొడిగె నరసింహ. గుర్రం లక్ష్మారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ కాసుల వెంకన్న గరిసె రవి పాలకూర్ల వెంకటేశం సామరామిరెడ్డి పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

● ఆరు గ్యారంటీలను కూడా తప్పకుండా అమలు చేస్తాం..

● తల్లాడలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

**ఖమ్మం / తల్లాడ జులై 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** ఎన్నికల్లో రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటను నిలబెట్టుకున్నారని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. గురువారం తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామ రైతు వేదిక ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయలు రుణమాఫీ నిధులను లబ్ధిదారుల రైతుల ఖాతాలో వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్కకి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి , తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ తల్లాడ గ్రామ రైతు వేదికలో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం తల్లాడ గ్రామ, తల్లాడ మండలం రైతులు, రుణమాఫీ లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, రుణమాఫీ రైతన్న సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సత్తుపల్లి ఏ డి ఏ నరసింహారావు, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, రాయల రాము, గణేశుల రవి, తుమ్మలపల్లి రమేష్,మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గుర్రం శ్రీనివాసరావు, ఎర్రి నరసింహారావు, కటిక కిరణ్ కుమార్, హనుమాన్



బుద్ధిసాగర్, రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# సొసైటీలో భారీ స్కాం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
# తల్లాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు: కిరణ్ డిమాండ్



**తల్లాడ జులై 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ: యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక మండల కేంద్రాల్లో ఉన్నటువంటి సొసైటీలో 2018, సంవత్సరంలో దాదాపుగా 2200, ఏటీఎం కార్డ్స్, దుగ్గిదేవర వెంకటకృష్ణ, బెల్లంకొండ వీర సైదులు , కొంతమంది సొసైటీలో పనిచేస్తున్న సిబ్బంది దొంగిలించి అందులో ఉన్నటువంటి డబ్బులు డ్రా చేసుకున్న వైనం ఇది అందరికీ తెలిసిన విషయమే, కానీ ఎవరైతే డబ్బులు డ్రా చేసి ఏటీఎం కార్డులు దొంగిలించి నారు ఇందులో ఎంతమంది పాత్ర ఉన్నది అనేది పూర్తిగా బయటికి రాలేదు, ఓపెద్ద నాయకుడు ఇదంతా నడిపించిండు అనేది అప్పటిలో ఒక సమాచారం, దానితోపాటు పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న రోజులు ఈ డబ్బులన్నీ వాటికి ఉపయోగించారనేది ఒక సమాచారం కానీ చర్యలు తీసుకోవాల్సినటు వంటి అధికారులు సొసైటీ పెద్దలు దొంగతనం జరిగింది చేసిన వారు ఎవరు అని తెలిసినా కానీ వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని, వీరి ద్వారా నష్టపోయిన రైతులు ఆవేదన చెందుతున్నారు అని కిరణ్ ఈ సందర్భంగాచెప్పడం జరిగింది ఇవే కాకుండా సుమారుగా 700 ,మంది రైతులు 42 లక్షల, వరకు దోపిడీ జరిగిందనేది నిర్ధారణ అయింది ,అంతేకాకుండా ఏటీఎం కార్డులు లో ఉన్నటువంటి డబ్బులను వేరువేరు రాష్ట్రాలలో వేరువేరు ప్రదేశాలలో తిరిగి డబ్బులు డ్రా చేయడం జరిగింది. దీనిపైన చాలా పోరాటాలు ధర్నాలు జరిగినవి కానీ ప్రభుత్వం ఎవరి మీద ఇంకా చర్యలు తీసుకోలేదు, ఎవరైతే చర్యలకి పాల్పడ్డారు వాళ్ళ మీద ఇంకా చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అని ఆయన చెప్పడం జరిగింది బాధితులు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, ఇదే సొసైటీలో పని చేస్తున్నటువంటి ప్రస్తుతం ఉన్నటువంటి వ్యక్తులు ,ఆరోజు చేసినటువంటి స్కాం లో కూడా పాల్గొన్నట్టు చెప్పారు ప్రభుత్వం దీనిపై చర్య తీసుకోవాలని ఎవరైతే ఇటువంటి వాటిని ప్రోత్సహిస్తున్నారు వారి పైన దోపిడీకీ పాల్పడిన వారి పైన కేసులు బనాయించి కఠినమైన శిక్షలు విధించాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ చెప్పడం జరిగింది అంతేకాకుండా ,క్లియర్ గా సొసైటీ లో పనిచేస్తున్న సిబ్బందితో మిలాకత్ అయ్యి అప్పట్లో అధికారంలో ఉన్నపార్టీ పెద్దలు అండదండలతో శంషాగిరి గా దొంగతనం చేసిబయట సమాజానికి భయపడకుండా చట్టాలకి లోబడి ఉండకుండా బయట తిరుగుతున్నారు వీరి బాధితులు ఇంకా చాలా మంది ఉన్నారు దొంగలు తీసుకున్నటు వంటి డబ్బులకు రైతులు చాలామంది అధిక వడ్డీలు చెల్లించారు డబ్బులు రైతులు తీసుకోకపోయినా వీళ్ళ పేరు మీద డబ్బులు డ్రా అయినాయి కాబట్టి అప్పు వీళ్ళ కింద చూపెట్టింది అలా చాలా వరకు రైతుల దగ్గర రికవరీ చేయడం జరిగింది సొసైటీలో అనేకమైనటు వంటి లోపాలు ఉన్నాయి కానీ చర్యలు తీసుకోవాల్సినటు వంటి పైన ఉన్న అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో రైతుల్లో బ్యాంకులు పై సమాజంపై నమ్మకం పోతుంది కాబట్టి దొంగలు ఎవరో క్లియర్గా అర్థమైంది కాబట్టి వాళ్లని వాళ్ళ దగ్గర రావాల్సినటువంటి డబ్బులు రికవరీ చేసి రైతులందరికీ ఇచ్చే విధంగా ప్రయత్నాలు చేసి వారికి తప్పకుండా శిక్ష పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి ఇంకా ఎవరైనా చేయాలి అంటే ఈ దొంగలకు సహకరించిన అధికారులు కూడా వారి యొక్క ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయాలి అప్పుడుగాని చట్టాలపై గౌరవం పెరిగి తప్పు చేయాలంటే భయపడతారు అని కిరణ్ చెప్పడం జరిగింది పూర్తి విచారణ జరిపి రైతులుకి రావాల్సినటువంటి డబ్బులు తిరిగి ఇవ్వాలి వారి కట్టినటువంటి వడ్డీ కూడా వారికి ఇవ్వాలి అంతేకాకుండా ఈ స్కామ్ లో ఎంత మంది పాల్గొన్నారు ఎంతమంది పాత్ర ఉన్నదో వారందరినీ శిక్షించే విధంగా చర్యలు తీసుకొని ఎవరైతే నష్టపోయారో వారందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ని కూడా కలవడం జరిగింది సార్ కి కూడా ఈ స్కామ్ యొక్క వివరాలు అందించామని, దీని పైన విచారణ చేస్తామని మంత్రి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు,

## రైతు ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు రుణమాఫీ: కాంగ్రెస్ నాయకులు :ఎర్రి నరసింహారావు



**తల్లాడ జులై 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ: తెలంగాణ రాష్ట్రంలో ఏదైతే ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైన్యం, దేశానికి వెన్నెముక అయినటువంటి రైతులకి రుణమాఫీ ప్రకటించడం రైతుల్లో వారి కుటుంబాల్లో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు, సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ ఖమ్మం జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మట్ట రాగమై, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, వీరందరికీ తల్లాడ మండల రైతులందరి తరఫున అభినందనలు తెలిపినారు, అదేవిధంగా రాష్ట్రంలో రైతులు పక్షాన నిలబడిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన చెప్పడం జరిగింది ఇప్పుడైనా ఎప్పుడైనా సరే రైతులు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలబడే ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన కొనియాడారు , రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆనందంతో ఉన్నారు, ఈ రాష్ట్రంలో రుణమాఫీ చేస్తే ఆర్థిక ఇబ్బందులు వస్తాయని ఆర్థిక నిపుణులు చెప్పారు, అయినా గాని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేస్తున్నాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## రైతు నేస్తం -రైతు రుణమాఫీ విడుదల సీఎం మంత్రివర్గానికి పాలాభిషేకం నిర్వహణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి. జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే మరియు జిల్లా అధికారులు మండలాధికారులు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది మరియు మండలంలోని దాదాపు వెయ్యి మంది రైతు రుణమాఫీ అర్హత పొందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర . బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి .సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రివర్గం మంత్రులకు పాలాభిషేకం చేసినారు వారితోపాటు రైతులు చాలా మంది పాల్గొని పాలాభిషేకం నిర్వహించి రైతు వేదిక దగ్గర వీడియో కాన్ఫరెన్స్ను రైతులు చూసి సంతోష్ వ్యక్తం పరిచినారు. ఎమ్మెల్యే పాలాభిషేకం చేసిన తర్వాత రైతు వేదిక దగ్గరికి ఎడ్ల బండి పైన ప్రయాణిస్తూ రుణమాఫీ ప్రచారం నిర్వహిస్తూ బయలుదేరినారు. ఎడ్ల బండిని మాజీ ఎంపీటీసీ వంగాల అశోకు గౌడ్ నడిపినారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు కాంగ్రెస్ మండల నాయకులు పాశం సత్తిరెడ్డి కనకాల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ జెడ్పిటిసి వాకిడి పద్మ అనంతరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ వంగాల అశోక్ గౌడ్. బొడిగె నరసింహ. గుర్రం లక్ష్మారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ కాసుల వెంకన్న గరిసె రవి పాలకూర్ల వెంకటేశం సామరామిరెడ్డి పాల్గొన్నారు.

## సంబరాలలో అన్నదాతలు!!

- కేశంపేట్ మండలంలోని అల్వాల గ్రామంలోని రైతు వేదికలో అంబరాన్నంటిన రైతు సంబరాలు
- ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి




**సి కె న్యూస్ :**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ నీ ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని కేశంపేట మండల జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి మండలంలోనిఅల్వాల గ్రామంలో రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్నారు. అల్వాల గ్రామంలో రైతులతో కలిసి ఆమె రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రుణమాఫీ కి సంబంధించి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ రాజశేఖర్ రెడ్డి తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం లో రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పొగిడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు మేలు జరిగిందని రైతుల పక్షపాతి పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ఇద్దరినీ జీవితాంతం మా గుండెల్లో ఉంచుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## వలిగొండ రైతు వేదికలో రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి. జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే మరియు జిల్లా అధికారులు మండలాధికారులు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది మరియు మండలంలోని దాదాపు వెయ్యి మంది రైతు రుణమాఫీ అర్హత పొందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర . బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి .సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రివర్గం మంత్రులకు పాలాభిషేకం చేసినారు వారితోపాటు రైతులు చాలా మంది పాల్గొని పాలాభిషేకం నిర్వహించి రైతు వేదిక దగ్గర వీడియో కాన్ఫరెన్స్ను రైతులు చూసి సంతోష్ వ్యక్తం పరిచినారు. ఎమ్మెల్యే పాలాభిషేకం చేసిన తర్వాత రైతు వేదిక దగ్గరికి ఎడ్ల బండి పైన ప్రయాణిస్తూ రుణమాఫీ ప్రచారం నిర్వహిస్తూ బయలుదేరినారు. ఎడ్ల బండిని మాజీ ఎంపీటీసీ వంగాల అశోకు గౌడ్ నడిపినారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు కాంగ్రెస్ మండల నాయకులు పాశం సత్తిరెడ్డి కనకాల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ జెడ్పిటిసి వాకిడి పద్మ అనంతరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ వంగాల అశోక్ గౌడ్. బొడిగె నరసింహ. గుర్రం లక్ష్మారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ కాసుల వెంకన్న గరిసె రవి పాలకూర్ల వెంకటేశం సామరామిరెడ్డి పాల్గొన్నారు.

## పెద్దవాగు ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలపై ఎంపీ రఘురా%శీ%రెడ్డి ఆరా

- భద్రాద్రి కలెక్టర్ కు ఫోన్



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని పెద్దవాగు ప్రాజెక్టు నిండి.. లోతట్టు ప్రాంతాల్లో వరద ఉధృతి నెలకొనడంతో అక్కడి సహాయక చర్యల గురించి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తెలుసుకున్నారు. గురువారం భద్రాద్రి కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ కు ఎంపీ స్వయంగా ఫోన్ చేసి.. రక్షణ చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎంపీకి వివరించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం





- రామాపురం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ చూస్తున్న మంత్రి జూపల్లి, రైతులు
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**రైతు రుణమాఫీ విడుదల సందర్భంగా డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు ఈ సందర్భంగా కొల్లాపూర్ మండలం రామాపురం రైతు వేదిక వద్ద రైతులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించి విన్నారు అనంతరం రుణమాఫీ పొందిన రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్నదాతలు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా రూ. లక్ష లోపు రుణమాఫీకి ఇవాళ శ్రీకారం చుట్టిందన్నారు. రుణమాఫీతో పండగ జరుపుకుంటున్న రైతులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పక్షాన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ లిమిట్ 10 లక్షలకు పెంచడం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామని మంత్రి జూపల్లి వివరించారు ఈ కార్య క్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ రైతులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ లో జరగబోయే సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

- సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,జులై 18,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన జిల్లా స్థాయి సన్నాహక సమావేశం టేకులపల్లి మండల కేంద్రంలోని సేవాఘడ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ విశిష్ట అతిథులుగా సేవాలాల్ సేన ప్రణాళిక కమిటీ చైర్మన్. త్రిసభ్య కమిటీ సభ్యులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్, టి ఎస్ టి టి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకడొత్ హతిరాం నాయక్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి రాంబాబు నాయక్ మాట్లాడుతు వచ్చే నెల 9 వ తారీకు న హైదరాబాద్ సరూర్నగర్ లో బాబు జాగ్జీవన్ రామ్ భవన్ లో జరగబోయే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను ఆయా జిల్లాల కమిటీ నాయకులు మరియు మండల కమిటీ నాయకులు అలాగే అనుబంధ కమిటీ నాయకులు శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు కళాకారులు గురువులు జాతి మనుగడ సాధనె లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు అలానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ప్రకటించడం జరిగినది ఈ కార్యక్రమంలా బిజెపి ఇల్లందు నియోజకవర్గ నాయకులు పుణ్యానాయక్ రాష్ట్ర కో కన్వీనర్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా అధ్యక్షు ధరావత్ సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ బద్రు నాయక్, లావుడ్యా వెంకటేష్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్, బోడ రమేష్ నాయక్, నవీన్ రాథోడ్ అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, బిజెపి మండల అధ్యక్షులు ధరావత్ బాలాజీ నాయక్ కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, గౌరవ అధ్యక్షులు అజ్మీర బాబు నాయక్, గౌరవ సలహాదారులు గన్న నాయక్ ధర్మజాగరణ సేన జిల్లా అధ్యక్షులు జరుపుల మంగీలాల్ నాయక్ అలాగే వివిధ మండల సేవాలాల్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు





## మాట తప్పని మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి
- రేవంత్,ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం







**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 18:**కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ ఇచ్చిన మాట ప్రకారం గురువారం రెండు లక్షల రూపాయల మేరకు రుణమాఫీని చేస్తూ నిర్ణయం తీసుకొని అమలు చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్న విషయంలో భాగంగా మఠంపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదూరీ కిషోర్ రెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు గుండా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ దిశగా పాలన సాగిస్తూ నేటి నుండి రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేశారని వారన్నారు గతంలో ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రుణమాఫీ చేసి నేటి నుండే రైతుల ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈనాడు ఈ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ కే దక్కిందని వారన్నారు.రైతులు తమ వ్యవసాయ పెట్టుబడి కోసం పంట రుణాల మాఫీని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి పిఎసిఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య వైస్ చైర్మన్ బాబు నాయక్ సీనియర్ నాయకులు చిలుక గురవయ్య,మాజీ సర్పంచ్లు కృపానందం,సుజాత సక్రు నాయక్ కుక్కల కాశయ్య ,బి సి సంఘం నాయకులు మహేష్ గౌడ్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ గాదె లుర్దు మరే రెడ్డి కొండేటి రామ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నర్సయ్య నాగు నాయక్, దైద రాయులు బుడిగ హుస్సేన్ ,బాషం వీరబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి బాబు మాజీ ఎంపిటిసి మేడి సామ్యూల్, నల్లబోతుల వెంకటేశ్వర్లు మల్లెబోయిన గోపయ్య జూలు వెంకటేశ్వర్లు,పొట్ట బాబు,యేసుమల్ల నర్సయ్య చింతల వీరబాబు,కేతే పల్లి జొజి మంగళ పల్లి జొజి బొడ్డు ఉపేంద్ర నిజాం ,నందిపాటి చంద్రయ్య, మన్యం కృష్ణారెడ్డి కూరాకుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి

- తీజ్ పండుగ ఉత్సవంలో
- కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణోతూ తులసి రామ్ నాయక్





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 18:** మఠంపల్లి మండలం చెన్నై పాలెం గ్రామంలో మాజీ జెడ్పిటిసి భూక్య నీలా మంజు నాయక్ ఆధ్వర్యంలోఘనంగా తీజ్ ఉత్సవాలు తండా మహిళలు జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు తులసిరాం నాయక్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని గిరిజన సాంప్రదాయం ప్రకారం తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు జ్యోతి శీను నాయక్ బానోతు తులసి రామ్ మాలోతు నాగేశ్వరావు మాలోటు రవీందర్ మేఘ నాయక్ వీరన్న నాయక్ మాంగు నాయక్ మాలోతు బుజ్జి మాలోతు మగధ నాయక్ పిల్లుట్ల ఆంజనేయులు మాలోతు బాలు నాయక్ మాలోటతు సక్రు నాయక్ శంకర్ నాయక్ శ్రావణ్ మొదలైన వారు పాల్గొని ఘనంగా ఉత్సవాలను జరుపుకున్నారు.

## చెన్నై పాలెం లో ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య జూలై 18:** మఠంపల్లి మండలం చెన్నయ్ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో తీజ్ పండగ వేడుకల్లో మఠంపల్లి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ఈశ్వర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఈ తీజ్ పండుగను లంబాడీలు ఘనంగా జరుపుతారని ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుందని తీజ్ ను ఎనిమిది రోజులు పాటు పూజించి తొమ్మిదో రోజు నిమర్జనం చేస్తారు ప్రతి ఏటా ఆషాఢ మాసంలో జరిగేది సంబరాలు అంబరాన్ని తాకె లా లంబాడీలు పండగ జరుపుకుంటారని తమకు మంచి వరుడు దొరకాలని పెళ్లిడు యువతలు తొమ్మిది రోజులు పాటు నవధాన్యాలు మొలకలను పూజలు చేయడం తీజ్ పండగ ప్రత్యేకత అని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# పెద్దవాగు వరద ఉధృతి పై ప్రజలను అప్రమత్తం చేయండి

- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్
- ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశం
- ఏపీ ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని అభయం
- అశ్వరావుపేట పెద్దవాగు ఘటనను నిరంతరం పర్యవేక్షిస్తున్న చేస్తున్న రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



**సికె న్యూస్ ప్రతినిధి:**

- భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పెద్దవాగు ఘటన పట్ల స్పందించిన రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
- గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.
- పెద్దవాగు సంఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే ఆ ప్రాంతం ఆంధ్రప్రదేశ్ కు దగ్గరలో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ నీరబ్ కుమార్ ప్రసాద్ తో మంత్రిగారు స్వయంగా మాట్లాడారు.
- మంత్రిగారి విజ్ఞప్తి మేరకు, ఆ వాగులో చిక్కుకున్న 30 మంది కూలీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు హెలికాప్టర్లను ఏర్పాటు చేసి వారిని రక్షించింది.
- సహాయక చర్యలలో పాల్గొని ప్రజల ప్రాణాలను కాపాడినందుకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంత్రిగారు కృతజ్ఞతలు తెలిపారు.
- మిగిలిన మరో అయిదుగురిని బయటికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీస్కోవాలని కూడా అధికారులకు సూచించారు.
- పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారులు సమన్వయంతో పని చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ను ఆదేశించారు.
- ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు
- మొత్తం పరిస్థితిని మంత్రిగారు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టామని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.

# మీ 'రుణం' తీర్చుకుంటున్నాం..





- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపుతున్నాం
- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రైతు రుణమాఫీ సంబరాల్లో
- ట్రాక్టర్ నడిపి జోష్ నింపిన
- ఆర్ఆర్ఆర్, తుంబూరు

**సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి:** కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని... వారి బాగు కోరుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీ అమలు చేసి.. వారి రుణం తీర్చుకుంటున్నామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష పంట రుణాలను మాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నాయకన్ గూడెం, కూసుమంచిలో నిర్వహించిన రైతు నంబరాల్లో ఎంపీ పాల్గొన్నారు. నాయకన్ గూడెం టోల్ ప్లాజా నుంచి కూసుమంచిలోని రైతు వేదిక వరకు రైతులు ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించగా ఎంపీ రఘురాం రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్లు నడిపి కర్షకుల్లో ఉత్తేజం నింపారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీని వానరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలోనే ఇచ్చిన గ్యారంటీలను అనులు చేసిందన్నారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తూ.. మాట నిలబెట్టుకుందన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, వారికి రుణమాఫీ చేయకుండా తాత్సారం చేసిందని విమర్శించారు. రైతులకు వ్యవసాయాన్ని పండుగలా చేసేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో సాగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయాలని ఎంపీ కోరారు.

ఈ కార్యక్రమాల్లో..: ఎంపీపీ బాణోత్ శ్రీనివాన్ నాయక్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, ఎడవెల్లి ముత్తయ్య, రామసహాయం వెంకటరెడ్డి, కాంగ్రెన్ మండల అధ్యక్షులు మట్టి గురవయ్య, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, బాజ్జూరి వెంకటరెడ్డి, భీష్మాచారి, రామిరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ విజయచంద్ర, ఏఓ వాణి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతన్నల రుణమాఫీ సంబరాలు

- గార్ల మండల కేంద్రం లో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జులై 18,** ఇల్లందు నియోజకవర్గం గార్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక నెహ్రూ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్ జడ్పిటిసి ఝాన్సీ లక్ష్మీ ఎంపీపీ గట్టు నాగరాజు గారు పాల్గొని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. అనంతరం సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఏకకాలంలో రైతు రుణమాఫీ సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంక్షిస్తూ.. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేస్తూ రూ.లక్ష రుణమాఫీని ఆచరిస్తున్న సందర్భాన్ని హర్షిస్తున్నాము. ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, తుమ్మల నాగేశ్వర రావు కి సహచరమంతులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఈ ఒక్కరోజే 11 లక్షల 50000 మందికి వారి అకౌంట్లో ఏడు కోట్ల రూపాయలను జమ చేసిన ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ దశాబ్ద కాలంలో రైతులకు లభించిన అతిపెద్ద ఊరటను పురస్కరించుకుని..ప్రదర్శనగా ముందుకు సాగనున్నారు. ఈ కార్యక్రమంలో పోచారం ఎంపీటీసీ సుగుణ సైదయ్య గోపాలపురం ఎంపీటీసీ ధనియాకుల రాజకుమారి ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా ముఖ్య నాగేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆడెపు వెంకటేశ్వర్లు గార్ల మండల సీనియర్ నాయకులు మంద రము చిలకబాబు కట్ట శీను వెంకయ్య కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుగులోత్ శీను లింగాల నాగేశ్వరరావు హరి కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య జూలై 18** హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కేక్ కట్ చేసి జగదీశ్ రెడ్డి కి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఉద్యమం సమయం నుండి మాజీ సీఎం కేసీఆర్ వెంట నడిచి పార్టీకి మరియు రాష్ట్రానికి ఎంతో మేలు చేశారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి మండల మాజీ పార్టీ అధ్యక్షుడు కోలాహలం కృష్ణంరాజు, మాజీ సర్పంచులు కోలాహలం లక్ష్మీనరసింహారాజు, పాండు నాయక్, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి, భూక్యా నాగు నాయక్, పార్టీ అధ్యక్షులు మామిడి శ్రీను, హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ చిన్నపంగు రాజీవ్, సోషల్ మీడియా కన్వీనర్ బేత శివారెడ్డి, మఠంపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి ఆరాల నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు భూక్యా బాబు నాయక్, గుండెపంగు సురేష్, చిన్నపంగు నాగబాబు మరియు పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేట్ కో -ఆపరేటివ్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్. పీటర్ నాయక్ నాయక్ లకావత్




**సికె న్యూస్ :**ఈ సందర్భంగా డాక్టర్ పీటర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకి ఏదో ఒక రోజున తగిన గుర్తింపు పదవి వస్తుందని గుర్తు చేశారు అంతేకాకుండా డాక్టర్ తేజవత్ బెల్లయ నాయక్ జోడోయాత్రలో భారతదేశానికి కాబోయే భావి భారత ప్రధానికి రాహుల్ గాంధీ జోడోయాత్ర లో కన్యాకుమారి నుండి జమ్మూ కాశ్మీర్ వరకు తనతోనే ఉంటూ అనునిత్యం సేవా కార్యక్రమాలను చేస్తూ లంబాడ బిడ్డగా తన జాతి మనుగడకై పాటుపడుతూ ప్రతి గిరిజన బిడ్డ అభివృద్ధి పథంలో అత్యంత స్థాయిలో ఎదిగేందుకు తనవంతు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు యువకులకు అండదండగా ఉంటూ ప్రోత్సహిస్తూ వచ్చారు దీనిని గమనించి డాక్టర్ తేజవత్ బెల్లయ నాయక్ ని ట్రైబల్ వెల్ఫేర్ చైర్మన్ గా నియమించడం చాలా శుభ పరిణామమని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ తను చేసిన సేవా కార్యక్రమాలు డాక్టర్ బెల్లయ నాయక్ ను వివరించారు. డాక్టర్ పీటర్ నాయక్ చేసే సేవలను గుర్తించి గిరిజన బిడ్డ ప్రతి ఒక్కరికి చేదోడు వాదోడుగా ఉంటూ వారు అత్యున్నత శిఖరాలను ఎక్కే విధంగా ప్రోత్సహించాలని చెప్పి డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ ను శాలువాతో సత్కరించారు


# చేతిలో సూటుకేసుతో ముంబై అంతా తిరిగిన హీరోయిన్!

ప్రియాంక మోహన్ ఆరెంజ్ చీర డిలైట్



నేడు బాలీవుడ్ లో దీపికా పదుకొణే స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అగ్ర హీరోయిన్లలో ఆమె ఒకరు. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు. లేడీ ఓరియేంటెడ్ చిత్రాల తోనూ సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుంది. ఐశ్వర్యారాయ్ తర్వాత అంతటి పేరు ప్రఖ్యాతలు దక్కించుకున్న భామగా పాపులర్ అవుతుంది. ఆ క్రేజ్ తోనే రణవీర్ సింగ్ ని ప్రేమించి వివాహం చేసుకుంది. ఇదంతా ఇప్పుడు. మరి ఒకప్పుడు దీపికా పదుకోణే ఎంటి? అంటే చాలా ఇంట్రెస్టింగ్ విషయాలే ఉన్నాయి. పరిశ్రమలో ఎలాంటి బ్యాకప్ లేకుండా ఎదిగిన నటి. క్యాలెండర్ గాళ్ గా పాపులర్ అయి సినిమాలకు ప్రమోట్ అయిన నటి. ఎదిగే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కుంది. తాజాగా పద్మావతి ఆ నాటి సన్నివేశాల్ని గుర్తు చేసుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే.. 'కెరీర్ ఆరంభంలో చేతిలో లగేజీ పట్టుకుని ముంబై అంతా తిరిగేదాన్ని. టీనేజర్ గా ఉన్నప్పుడే ముంబై కి వచ్చాను. అప్పటికి సిటీ కూడా పెద్దగా తెలియదు. ఎవరూ స్నేహితులు లేరు. అవకాశాల కోసం చాలా కష్టాలు పడ్డాను. ఉదయం వెళ్తే అర్ధరాత్రి వరకూ తిరుగుతూనే ఉండేదాన్ని. చేతిలో సూట్ కేసు..నాతో ఓ క్యాబ్ ఉండేది. క్యాబ్ లోనే నిద్రపోయేదాన్ని. మరోవైపు ఇంట్లో వాళ్ల టెన్షన్ .

నేను క్షేమంగా ఉన్నానా? లేదా? అని అమ్మనాన్నలు బెంగపెట్టుకునేవారు' అని ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది. ఓవర్ నైట్ లో స్టార్ డమ్ ఎవరికీ సొంతం కాదు. అందులోనూ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారికి ఎన్నో ఎళ్లు పడుతుంది. ఈ ప్రోసస్ లో రకరకాల కష్టనష్టాలు..సవాళు ..అవమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాటన్నింటి దీపిక అధిగమించింది. అందుకే నేడు అంత గొప్ప స్థానంలో ఉంది. ప్రస్తుతం అమ్మడు బాలీవుడ్ లో ఎంత బిజీగా ఉందో తెలిసిందే. వృత్తి..వ్యక్తిగత జీవితాన్ని ఎంతో సంతోషంగా ముందుకు తీసుకెళ్తుంది.



కృతి సనన్ అద్భుతమైన చీర లుక్‌తో మెస్మరైజ్ చేసింది



# తారక్ జోడి ఎవరంటే?



జూనియర్ ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ ఇండస్ట్రీలోకి వార్ 2 సినిమా ద్వారా అడుగు పెట్టబోతున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ సినిమాకు సీక్వెల్ గా రాబోతున్న ఈ ప్రాజెక్టుపై అంచనాలు అయితే మామూలుగా లేవు. బ్రహ్మాస్త్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే మొదలయ్యింది.

ఎన్టీఆర్ హృతిక్ రోషన్ ఇద్దరు షూటింగ్లో అయితే పాల్గొన లేదు. కానీ దర్శకుడు మాత్రం కొన్ని కీలకమైన సన్నివేశాలను షూట్ చేస్తున్నాడు. ఇక ఎన్టీఆర్ మాత్రం డిసెంబర్ నెలలో షూటింగ్లో పాల్గొనే అవకాశం ఉండటట్లుగా తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయిలో నటీనటులు కూడా దర్శకుడు ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఎన్టీఆర్ నెగటివ్ షెడ్ లో పవర్ఫుల్ విలన్ గా కనిపిస్తాడు అని కూడా గాసిప్స్ వస్తున్నాయి. అతనికి జోడిగా బాలీవుడ్ హీరోయిన్ నటించబోతున్నట్లుగా తెలుస్తుంది. ఆమె మరెవరో కాదు ప్రస్తుతం రాంచరణ్ తో గేమ్ ఛేంజర్ లో నటిస్తున్న కీయరా అద్వానీ అని తెలుస్తుంది. ఈ బ్యూటీ ఇదివరకే తెలుగులో మహేష్ బాబుతో భరత్ అనే నేను, రామ్ చరణ్ తో వినయ విధేయ రామ.. సినిమాలలో నటించింది. ఇక ఇప్పుడు రామ్ చరణ్ శంకర్ కాంబినేషన్లో రూపొందుతున్న గేమ్ ఛేంజర్ చేస్తోంది. వీటితోపాటు మరో తెలుగు సినిమాకు కూడా త్వరలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతోంది. ఇక జూనియర్ ఎన్టీఆర్ కు జోడిగా వార్ 2 సినిమాలో కూడా కనిపించబోతున్నట్లు సమాచారం. ఇకపై కీయరాతో పాటు ఎన్టీఆర్ కూడా డిసెంబర్లో రెగ్యులర్ షూటింగ్లో పాల్గొనే అవకాశం ఉందట.